ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం | 6 | మే | 2025 | పేజీలు: 3

ప్రజా సమస్యలను సాధ్యమైనంత
# త్వరగా పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
ప్రజల సమస్యలు వెంటనే పరి ష్కరించాలి
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్
డిపిఓ కార్యాలయంలో
15 మంది ప్రజా సమస్యలను పరి ష్కరించిన జిల్లా ఎస్పీ

2

ఆరోగ్యం పాఠశాల కార్యక్రమం ద్వారా
# అనేక మార్పులు



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** ఆరోగ్య పాఠశాల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఎన్నో మా ర్పులు వచ్చాయి అని జిల్లా క లెక్టర్ రాజర్షి షా తెలిపారు. తొ లిసారిగా పదవ తరగతి విద్యా ర్థుల తల్లిదండ్రుల తో గూగుల్ మీట్ ద్వారా కలెక్టర్ సమావే శం నిర్వహించారు. రాష్ట్రం లో నే పదవ తరగతి ఫలితాలలో జిల్లా15 వ స్థానం నుండి 9 వ స్థానంలో అగ్రగామి గా నిలిచిం దని అన్నారు. జిల్లా కలెక్టర్ స హయ సహకారాలతో విద్యా ర్థుల పై చూపించిన ప్రత్యేక శ్ర ద్ధ, ప్రోత్సాహం తో, గూగుల్ మీట్ ద్వారా ది శా నిర్దేశం తోనే జిల్లా టాప్ గా నిలిచిందని పే ర్కొన్నారు. అందరి సహకారం తో జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 97. 18 శాతం ఉ త్తీర్ణత తో రాష్ట్ర స్థాయిలో 9 వ స్థానం నిలిచిందని కలెక్టర్ ను అభినందిస్తూ, హర్షం వ్యక్తం చే శారు. పదో తరగతి విద్యార్థుల కు కలెక్టర్ అభినందన అత్య ధిక మార్కులు సాధించిన ప్ర భుత్వ పాఠశాల విద్యార్థులను సన్మానించి, అభినందించిన క లెక్టర్ టా పర్ గా నిలిచిన వి ద్యార్థులు మాట్లాడుతూ కలె క్టర్ కి ధన్యవాదాలు తెలుపు తూ వారి, వారి గోల్స్ ను వివ రించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్, డి ఐ ఈ ఓ గణేష్, వెల్ఫేర్ హాస్టల్ ప్రిన్సిపా ల్స్, విద్యార్థులు, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు, తదిత రులు పాల్గొన్నారు.



గిరిజనుల సమస్యలకు
# సత్వర పరిష్కారం

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త

**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** గిరిజన ప్రజల సమస్యల పరి ష్కారానికి త్వరితగతిన చర్య లు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజె క్ట్ అధికారి ఖుష్బు గుప్తా అధి కారులను ఆదేశించారు .సోమ వారం ఉట్నూర్ ఐటీడీఏకార్యా లయ ఛాంబర్ లో నిర్వహించి న ప్రజావాణిలో వివిధ ప్రాంతా ల నుండి వచ్చిన ప్రజల సమ స్యల అర్జీలను స్వీకరించారు. ఉట్నూర్ మండలం కామైపేట్ గ్రామానికి చెందిన భీంరావ్ త మ గ్రామానికి విద్యుత్ సౌక ర్యం కలిపించమని, బోథ్ మం డలం సంఘ్వీ గ్రామానికి చెంది న రాజేశ్వరి తనకు ఆర్ ఓ ఎ ఫ్ ఆర్ పట్టా మంజూరు కల్పిం చమనిజైనూర్ మండలం పాన పటర్ గ్రామానికి చెందిన ఆత్రం లత తనకు ఏదైనా ఉద్యోగం ఇప్పించమని కోరారు. పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరో సా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు సమర్పిం చారు. సమస్యల పరిష్కారాని కి వెంటనే చర్యలు తీసుకోవాల ని పివో సంబంధిత శాఖల అధి కారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలోఎపిఓ(పీవీటిజీ)మెస్రంమనోహ ర్ , ఏఓ దామో దర స్వామి మనోహర్ ,ఈ ఈ తనజీ, పి హెచ్ ఓ సందీప్ కు మార్, మేనేజర్ శ్యామల డిపిఓ ప్రవీణ్ జేడీఎం నాగభూ షణం , అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళలలో ప్రావీణ్యం లభిస్తుంది

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్
ఆదివాసీల అభివృద్ధి విద్యార్థి దశ నుండి ప్రారంభం కావాలనే సదుద్దేశంతో
ప్రత్యేక సమ్మర్ క్యాంప్ ప్రారంభం
ఘనంగా పోలీస్ సమ్మర్ క్యాం ప్ ప్రారంభం
ఆటల వల్ల శారీరక, మానసిక దృఢత్వం లభిస్తుంది
ఆదిలాబాద్ లో ఉత్సాహంగా పాల్గొన్న 200 మంది విద్యార్థి ని, విద్యార్థులు, చిన్నారులు
జిల్లాలో నాలుగు చోట్ల 470 మంది విద్యార్థులతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఇచ్చోడ, ఇంద్ర వెల్లి, నార్నూర్ లలో ఏకకాలం లో ప్రారంభం
వేసవి కాలంలో విద్యార్థులకు ఆటవిడుపుగా సమ్మర్ క్యాంప్
చెడు అలవాట్లకు, వ్యసనాల కు అలవాటు కాకుండా ఉండ డానికే పోలీసుల ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహణ... అన్ని అంశాలలో పాల్గొనాలని జిల్లా ఎస్పీ పిలుపు

3



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

## ప్రజావాణి లో 148 దరఖాస్తు లు.. జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపడానికి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశా రు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలె క్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదన పు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ మండ లాల నుండి వచ్చిన దరఖాస్తు దారులు తమ సమస్యలను దరఖాస్తు రూపంలో సమర్పిం చారు.జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఓపికగా విని స మస్య పరిష్కారానికి సంబం ధిత అధికారులకు తక్షణమే ప రిష్కరించాలని తెలిపారు. ఈ ప్రజావాణి లో 148 దరఖాస్తు లు వచ్చాయని, ఇందిరమ్మ ఇ ళ్లు, పెన్షన్, పంచాయితి,విద్య, రెవెన్యు, తదితర శాఖల నుం డి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందనీ అన్నారు.ఈ ప్ర జా వాణిలో జిల్లా అధికారులు, రె వెన్యు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి

**ఆదిలాబాద్ బ్యూరో మే 5 (ప్రజా జ్యోతి)** కిరాణా షాప్ లో పెట్రోల్ పో స్తూ ఉండగా ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదనీ కి గురైన బెలా మండలం బాది గ్రామస్తుడు బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త బొల్లి దయాకర్ ప్రమాదానికి గుర య్యారు. ఒళ్లంతా కాలిన గా యాలతో బాధపడుతున్న ఆ యన ను సోమవారం మాజీ మంత్రి జోగు రామన్న వారి గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కు టుంబ సభ్యులు అధైర్య పడ వద్దని ధైర్యాన్ని చెప్పారు. వై ద్యులకు ఫోన్ చేసి పరిస్థితిపై ఆరాతిసి తనకు మెరుగైన వై ద్యం అందించాలని కోరారు. ప్రమోద్ రెడ్డి, మస్కే తేజరావు, బిక్కీ ఆశన్న పోచ్చరెడ్డి తదిత రులు ఉన్నారు.



## ప్రజా సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

### ప్రజల సమస్యలు వెంటనే పరి ష్కరించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్

### డిపిఓ కార్యాలయంలో 15 మంది ప్రజా సమస్యలను పరి ష్కరించిన జిల్లా ఎస్పీ

**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** ఫిర్యాదుదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహజాన్ ఆదేశించా రు. ప్రజల సమస్యల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిం చవద్దని ఆయన పేర్కొన్నారు. ప్రతి సోమవారం స్థానిక పోలీ సు ముఖ్య కార్యాలయంలో ప్ర జా ఫిర్యాదుల రోజును నిర్వ హించడం జరుగుతుందని ప్ర జలు వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. సోమవా రం స్థానిక పోలీస్ ముఖ్య కా ర్యాలయం నందు 15 మంది ఫిర్యాదుదారులు హాజరై సమ స్యలను జిల్లా ఎస్పీకి వివ రిం చారు, నిన్న వెంటనే జిల్లాఎస్పీ సమాధిత పోలీసు అధికారుల కు ఫోన్ ద్వారా ఆదేశాలను జారీచేశారు. ప్రజా సమస్యల ను త్వరితగతిన పరిష్కరిం చాలని సిబ్బందికి సూచించా రు. ఫిర్యాదు దారుల పట్ల గౌర వంగా వ్యవహరిస్తూ ప్రజా స మస్యలను త్వరితగతిన పరి ష్కరించినప్పుడే పోలీసుల ప ట్ల ఉన్న గౌరవం పతక స్థాయికి చేరుకుంటుందని, ప్రజలలో పో లీసుల పై నమ్మకం, కీర్తి ప్రతిష్ట లు పెంపొందించబడతాయని తెలిపారు. సుదూర ప్రాంతాల ఫిర్యాదు దారులు జిల్లా పోలీ సు కార్యాలయానికి చేరుకోలేని వారు మెసేజ్ యువర్ ఎస్పి కా ర్యక్రమం ద్వారా 87126599 73 నంబర్ కు వాట్సఅప్ ద్వా రా సంప్రదించాలని తెలిపారు. సోమవారం స్వీకరించిన ఫిర్యా దులలో కుటుంబ తగాదాలు, భార్యాభర్తల మధ్య సమస్య లు, వివిధ కేసుల నమోదు పై ఉన్న సమస్యలపై జిల్లా ఎస్పీకి పలువురు ఫిర్యాదులు అందజే శారు.ఈ కార్యక్రమంలో సిసి కొండ రాజు, ఫిర్యాదుల విభా గం అధికారిని జైస్వాల్ కవిత సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.

## సెర్ప్ సీఈవో దివ్యదేవ రాజన్‌ను కలిసిన స్వచ్ఛ గ్రహి అవార్డు గ్రహీత ఆత్రం సుశీల



**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండ లంలో బాబేర గ్రామానికి చెంది న ఆదివాసి మహిళా స్వయం సహాయక సంఘంలో చేరి అం చెలంచెలుగా ఎదుగుతూ సం ఘం, గ్రామ సంఘం, మండల సమాఖ్య అధ్యక్ష స్థాయికి ఎది గి స్వచ్ఛందంగా ప్రభుత్వం అ మలు చేస్తున్న సంక్షేమ పథకా లను సంఘ సభ్యులకు వివరి స్తూ అవగాహన కల్పిస్తూ 202 1 సంవత్సరంలో ఆనాటితెలం గాణ రాష్ట్ర గవర్నర్ గవర్నర్ తమిళ సై సౌందర్య రాజన్ చే తుల మీదుగా స్వచ్ఛ గృహి అ వార్డు తీసుకున్న విషయం అం దరికీ విధితమే. ప్రస్తుతము ఆ త్రం సుశీల సోమవారం హైద రాబాద్ లో సేర్ప్ కార్యాలయం లో రాష్ట్ర పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవరాజన్ మర్యాదపూర్వకంగా కలిసి సె ర్ప్ సంస్థ అమలు పథకాలను క్షేత్రస్థాయిలో పేదలు, నిరుపేద లకు, గిరిజనులకు అవగాహన కల్పించి వారి కోసం విశేషంగా కృషి చేసినందుకు తన కష్టాన్ని తను చేసిన కృషిని గుర్తించి పే దరిక నిర్మూలన సంస్థలో చిరు స్థాయి ఉద్యోగం ఇవ్వాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవ రాజన్ ను కోరారు.




## ఆర్జీయూకేటీ అధ్యాపకుడికి డాక్టరేట్

### అభినందించిన వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**బాసర మే 5 (ప్రజా జ్యోతి)** బాసర అర్జీయూకేటీలో అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న చింతం శ్రవణ్ కి డాక్టరేట్ పొందడం పట్ల వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అభినందించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం నుంచి Performance Optimisation of GC-eDRAM Memory Controller for Multi-Processor SoC అనే అంశంపై పీహెచ్.డి పట్టా పొందారు. ఈ పరిశోధనలో అధునాతన ప్రాసెసర్ల కోసం మెమొరీ కంట్రోలర్ల రూపకల్పన, స్లేవ్ పిరిఫెరల్స్ యొక్క యాక్సెస్ సమయాన్ని మెరుగుపర్చడం, మరియు ప్రాసెసర్ పవర్ వినియోగం, యాక్సెస్ లేటెన్సీ మధ్య సమతుల్యత సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పరిశోధనకు మార్గదర్శకులు ప్రొఫెసర్ కలీం ఫాతిమా, సూపర్‌వైజర్, శ్రీ పీ. చంద్ర శేఖర్ కో–సూపర్‌వైజర్ ఉన్నారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ మాట్లాడుతూ చింతం శ్రవణ్ పరిశోధనను అభినందిస్తూ, “అధునాతన టెక్నాలజీలోకి వెళ్లే మార్గాన్ని యువ శోధకులు సిద్ధం చేస్తున్నారు. ఇటువంటి పరిశోధనలు పరిశ్రమల అభివృద్ధికి దోహదపడతాయి,” అని ప్రశంసించారు. తన పీహెచ్డీ పట్టాను తల్లిదండ్రులైన చింతం రమేష్, హేమలత అంకితం ఇచ్చారు. పిహెచ్డి పట్టా పొందడం పట్ల విశ్వవిద్యాలయ విద్యార్థులు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## పుణ్యతిథి వర్ధంతి పాల్గొన్న గజానంద్ నాయక్



**నార్నూర్ మే 05(ప్రజా జ్యోతి)** ఆర్టీవో రమేష్ రాథోడ్ తండ్రి, మాజీ ఎంపీటీసీ, హరి భక్త పారాయణ స్వర్గీయ రాథోడ్ భీక్కు ప్రథమ పుణ్యతిథి వర్ధంతి కార్యక్రమంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కార్యక్రమంలో %ఉూా% గణేష్ రాథోడ్, అసిస్టెంట్ మేనేజర్ రాథోడ్ నరేష్, చౌహన్ ప్రేంసింగ్ సాహెబ్ రావ్, రమేష్ మరియు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# శిక్షణ వల్ల పిల్లలకు ప్రత్యేక కళలలో ప్రావీణ్యం లభిస్తుంది

**ఆదిలాబాద్ బ్యూరో మే 5, (ప్రజా జ్యోతి)** వేసవి కాలంలో పిల్లలకు ఆట విడుపుగా ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు కా కుండా ఉండడానికి, ప్రత్యేకంగా ఆదివాసీలు అన్ని రంగాల లో అభివృద్ధి చెందాలని, చిన్న నాటి నుండి పిల్లలకి, విద్యార్థి నీ విద్యార్థులకు వ్యాయామం శిక్షణ అందించి ఉన్నత స్థానా ల కు ఎదగాలనే సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ పీఎస్ సుదూర దృష్టి ఆలోచన తో జిల్లా పోలీసుల ఆధ్వర్యం లో నాలుగు చోట్ల ఏకకాలంలో నెల రోజుల పాటు సమ్మర్ క్యాంపును సోమవారం ప్రారం భించడం జరిగిందని ఆదిలా బాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈ స మ్మర్ క్యాంపు ఆదిలాబాద్ జి ల్లాలో ఆదిలాబాద్ పట్టణం లో ని ఏఆర్ హెడ్ క్వార్టర్స్ (200), ఇచ్చోడ పోలీస్ స్టేషన్ (120), ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ 100), నార్నూర్ (50) పోలీస్ స్టేషన్ లో సోమవారం ఏకకాలంలో ప్రారంభించడం జరిగిందని తె లిపారు. ఈ సమ్మర్ క్యాంపు లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 470 మంది విద్యార్థులు పా ల్గొని వివిధ అంశాలలో శిక్షణ ను తీసుకోనున్నారు. మొదట గా జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లా డుతూ యువత, చిన్నారులకు ఒకే అంశంపై పదేపదే శిక్షణను అందించడం ద్వారా వారు ఆ కళలో నిష్ణాతులై ఉన్నత స్థా నానికి ఎదుగుతారని తెలిపా రు. ముఖ్యంగా ఆటల వల్ల పిల్లలకు విద్యార్థినీ విద్యార్థు లకు మానసిక శారీరక దృఢ త్వం లభిస్తుందని తెలిపారు. సమ్మర్ క్యాంపు ద్వారా పిల్లలకు ఆటవిడుపు గా ఉంటుంద ని, అన్ని రంగాలలో సరైన శిక్ష ణను అందించడం జరుగుతుం దని తెలిపారు.ఈ సమ్మర్ క్యాంపులో పోలీసుల ఆధ్వ ర్యంలో యోగ, కరాటే, కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, బాస్కెట్ బా ల్, పిఈటీ తో పాటు సమ్మర్ క్యాంపులో పలు రోజులు పో లీస్ స్టేషన్ సందర్శన, నిర్వా హణ, జైలు సందర్శన, పోలీస్ ఆధ్వర్యంలో ఉండే ఆయుధా ల ఉపయోగం, వాటి పనితీరు పై, జిల్లా పోలీసులు తీసుకున్న టువంటి కటోర శిక్షణ పై ప్రత్యే కంగా అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. తదుపరి చిన్నారులు ప్రదర్శిం చినటువంటి కరాటే సందర్శిం చి, ప్రత్యేకంగా కరాటే, యోగ, పి ఈ టి నిష్ణాతులచే ప్రత్యేకం గా శిక్షణను అందించనున్నట్లు తెలిపారు. చిన్నారులతో కలిసి క్రికెట్, వాలీబాల్ ఆడి సమ్మర్ క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్రావు, డీఎస్పీలు పో తారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రె డ్డి, ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణా కర్, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ లు డి వెంకటి, ఎన్ చంద్రశేఖర్, కరా టే మాస్టర్ ప్రవీణ్, యోగ మా స్టర్, పీఈటి సందీప్, రిజర్వ్ సి బ్బంది తదితరులు పాల్గొన్నా రు.





## ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న క్రాంతి

**మందమర్రి , 04 ( ప్రజాజ్యోతి) :** మందమర్రి పట్టణానికి చెందిన పాత్రికేయుడు క్రాంతి కుమార్ ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్నారు. తెలుగు సంస్కృతి సాహితి స్వచ్ఛంద సేవా సంస్థ అధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ కేంద్రంగా నిర్వహించిన కార్యక్రమంలో క్రాంతి కుమార్ జాతీయ అవార్డ్ అందుకున్నారు. ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న క్రాంతి కుమార్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చిన నేపథ్యంలో అవార్డ్ అందుకోవడం జరిగిందని ఈ అవార్డ్ మరింత బాధ్యతను పెంచిందని అన్నారు.



## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు

**జాడి రాజేందర్, చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన ప్రధాన కార్యదర్శి.**

**ప్రజాజ్యోతి మే 05(చెన్నూరు)** తమ తోటి యువ నాయకుల సహకారంతో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతామని చెన్నూరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జాడి రాజేందర్ అన్నారు. సోమవారం రోజున పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో రాజేందర్ నానమ్మ, తాతయ్యల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా చెన్నూరు సీఐ దేవేందర్ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ, చుట్టు పక్కల గ్రామాల నుండి వస్తున్న ప్రజల దాహార్థిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని, తోటి మిత్రులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుల సహకారంతో చలివేంద్రం నిర్వహించేందుకు ముందుకు వచ్చినట్లు రాజేందర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం:

**కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే5 ,( ప్రజాజ్యోతి )** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన భూభారతి చట్టం (ఆర్వోఆర్ చట్టం%-%2025) ద్వారా భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతు వేదికలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న భూసమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించిందని, ఈ చట్టం అమలుతో ధరణి చట్టానికి ముందున్న సాధాబైనమా ప్రక్రియ తిరిగి వినియోగంలోకి రానుందని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారమవుతాయని వివరించారు. నూతన చట్టం ప్రకారం భూ సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేస్తే, సంబంధిత అధికారులు నిర్ణిత గడువులోగా విచారించి, పరిష్కార చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నేటి నుండి కుంటాల మండలంలో గ్రామ రెవెన్యూ సదస్సులు ప్రారంభమయ్యాయని, ప్రజల నుంచి భూసంబంధిత దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. అనంతరం సదస్సులో పాల్గొన్న ప్రజలు, రైతుల సమస్యలను కలెక్టర్ స్వయంగా విని, పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. ఈ అవగాహనా సదస్సులో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సందీప్ కుమార్, తహసిల్దార్ రాజు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకం అప్లికేషన్లు మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలి

**రామకృష్ణాపూర్, మే05 (ప్రజాజ్యోతి):** రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఆన్ లైన్ నందు దరఖాస్తూ చేసుకున్న లబ్దిదారులు వారి యొక్క దరఖాస్తులను క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయము నందు సమర్పించవలేనని ఏప్రిల్ 01, 2025న క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. నేటి వరకు ఆన్ లైన్ ద్వారా 1995 దరఖాస్తులు వచ్చాయని, మున్సిపల్ కార్యాలయము నందు మనువల్ ఫార్మ్ 1524 మంది మాత్రమే సమర్పించినారన్నారు. సంబంధిత పత్రములు బ్యాంకులకు పంపవలసి ఉన్నందున దరఖాస్తుదారులు ఆన్ లైన్ నందు అప్లై చేసుకున్న (కార్యాలయము నందు ఫారములు ఇవ్వని వారు) వారు వారి యొక్క దరఖాస్తు ఫారములు (ఆన్ లైన్ ఫారం, రాజీవ్ యువ వికాస్ అప్పికేషన్ ఫారం, లబ్దిపొందుటకు అవసరమగు దృవీకరణ పత్రములు) మే 08,2025 లోపు క్యాతనపల్లి పురపాలక సంఘ కార్యాలయము నందు అందజేయగలరని కోరారు.

# ఐదుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

**అదిలాబాద్ రెండవ పట్టణ సీఐ సిహెచ్ కరుణాకర్ రావు**

**రూ 8,800/- నగదు, పేకాట ముక్కలు, నాలుగు మొబైల్ ఫోన్ లు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**

**ఆదిలాబాద్ రెండో పట్టణ పో లీస్ స్టేషన్ లో కేసు నమోదు విచారణ**

**ఆదిలాబాద్ టౌన్ మే 5, (ప్రజా జ్యోతి)** లారీ అసోసియేషన్ కార్యాలయంలో పేకాట ఆడుతున్నారని అందిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేశారు. ఈ పేకాట స్థావ రంపై పోలీసులు దాడి చేసి ఐ దుగురు పేకాట రాయులను అరెస్టు చేశారు. వివరాలు ఇ లా ఉన్నాయి ఆసాంఘిక కార్య కలాపాలను పూర్తిగా రూ పు మాపలనే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు సోమవారం ఆదిలాబా ద్ రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో లారీ అసోసియేషన్ ఏరియా వద్ద పేకాట ఆడుతు న్నారనే విశ్వసనీయ సమాచా రం మేరకు దాడి చేయగా సం ఘటన స్థలంలో పేకాట ఆడు తూ ఐదుగురు నిందితులు ప ట్టుబడ్డారని తెలిపారు. వారి వద్ద నుండి రూ 8,800/– నగ దు, నాలుగు మొబైల్ ఫోన్లు, నాలుగు ద్విచక్ర వాహనాలు, స్వాధీనం చేసు కోవడం జరి గిందని తెలిపారు. పట్టు బడిన వారిలో సిరాజ్ ఖాన్, షేక్ హ సేన్, సందీప్, షబ్బీర్ ఖాన్, షేక్ మునీర్ వీరందరూ లారీ ఓనర్లు డ్రైవర్లు గా ఉన్నారని తెలిపారు. ఎలాంటి అసాంఘి క కార్యకలాపాలు ఆదిలాబాద్ రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించడానికి లే దని, నిర్వహించిన వారిని ఉపే క్షించేది లేదని, వారిపై చట్టపర మైన చర్యలు తప్పవని హెచ్చ రించారు.

